## 24 నుండి మార్చి 3 వరకు గవిమఠ స్థిత చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు

**-పోస్టర్లను ఆవిష్కరించిన మఠం పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి**


బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ గవిమఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ పంచమి 24వ తేదీ శుక్రవారం నుండి మార్చి 3 శుక్రవారం ద్వాదశి వరకు జరుగనున్నాయి. కర్నాటక రాష్ట్రం టుంకూరులోని శాఖా మఠంలో బుధవారం మఠం 8వ పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవరాజేంద్ర మహాస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ, ఏజెంట్ పి.రాజన్నగౌడ్, సీనియర్, జూనియర్ సహాయకులు శంకర్, మధుతో కలిసి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 27న సోమవారం పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం, 28న మంగళవారం మధ్యాన్నం మహాగణారాధన, రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగనుండగా మార్చి 1న బుధవారం సాయంత్రం బ్రహ్మరథోత్సవం, 2న గురువారం లంకాదన మహోత్సవం జరుగనుంది.

## ఉరవకొండ 108 అంబులెన్స్‌కు జబ్బు చేసింది..!

**-టైర్లు పాడై ప్రభుత్వాసుపత్రికే పరిమితమైన అత్యవసర చికిత్స అంబులెన్స్**


ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో నిలిపివుంచిన ఉరవకొండ 108 వాహనం

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండలానికి చెందిన 108 అత్యవసర వైద్య చికిత్స వాహనం (ప్రాణదాత)కు జబ్బు చేసింది. అంబులెన్స్‌కు చెందిన నాలుగు టైర్లు పూర్తిగా పాడైపోవడంతో కదలలేని స్థితిలో ఈనెల 4వ తేదీ నుండి నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వాసుపత్రికే పరిమితమైంది. దీంతో ఉరవకొండ మండలంకు చెందిన రోగులు, క్షతగాత్రులకు అత్యవసర చికిత్సలు అందించి వారిని ఆసుపత్రులకు తరలించే సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఎవరైనా 108 అవసరమై ఫోన్‌చేస్తే కాల్ సెంటర్ వారు వజ్రకరూరు, కూడేరు ఇతరత్ర మండలాలకు చెందిన 108 అంబులెన్స్‌లను అక్కడి పంపాల్సి వస్తుండగా ఆయా మండలాల నుండి అంబులెన్స్‌లు ఘటనా స్థలాలు, రోగుల వద్దకు చేరుకునేలోపే జరుగాల్సి నష్టం జరిగిపోతోంది. ప్రతిరోజూ 8 నుంచి 10 కాల్స్ అందుకొని సేవలందించే అంబులెన్స్‌కు టైర్లు సమకూర్చాలని 108ల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థకు సిబ్బంది ఎన్నిమార్లు కోరినా స్పందన లేదని సమాచార ం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి 108 అంబులెన్స్ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## చుక్కల భూముల సమస్యలు పరిష్కారం కాక చుక్కలు

**- రెండు లక్షల ఖాతా భూముల సమస్యలను పరిష్కరించండి**

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** చుక్కల భూముల సమస్యలు సత్వరం పరిష్కారం కాక ఆ సమస్యలు చుక్కలు చూపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటి సమస్యను పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. అదే విధంగా 2 లక్షల ఖాతాలు అనగా 22ఎ భూముల సమస్యలను కూడా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. రెండు లక్షల ఖాతాల్లోకి భూములు ఎలా పోతాయంటే గత యాభై, 70 ఏళ్ల క్రితం ఉన్న భూమికి సంబంధించి అప్పుడు ఎలాంటి ఆధారాలు, పట్టా పాసుపుస్తకం చేసుకోక తరువాతి తరం వారు కూడా పాస్‌పుస్తకాలు 1బి లాంటివి చేసుకోకపోవడంతో సదరు భూములు 2 లక్షల ఖాతాల్లోకి వెళ్లాయి. ఆ భూములను అనుభవిస్తుంటారు కానీ వాటికి సరైన ఆధారాలు ఉండవు. అంటే సదరు భూమిని పట్టా, పాస్‌పుస్తకం, అడంగల్‌లో లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సదరు భూములకు 1బి పాస్‌పుస్తకాలు రావాలంటే డైక్లాట్‌లో పేర్లు ఉండి వంశవృక్షం తీసుకుని, ఆర్‌ఎస్‌ఆర్ రెవెన్యూ రికార్డులో పేర్లు ఉండి దానికి సంబంధించిన పత్రాలు ఉండటంతోపాటు ఈసి కోరితే ఏ రైతు పేరు వస్తుంది. ఆ రైతులకు సంబంధించిన వివరాలను వంశ వృక్షాలను, పట్టాలను సమర్పిస్తే 2 లక్షల ఖాతాలు సెటిల్ అవుతాయి. రైతులు అర్హత పత్రాలను సంబంధిత డాక్యుమెంట్లను రెవెన్యూ అధికారులకు ఇస్తే అవి పరిష్కారం అవుతాయి. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని మండల రైతులు కోరుతున్నారు.

## ఇదేం ఖర్మరా మన రాప్తాడుకు


ఇదేం ఖర్మరా మన రాప్తాడుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

**రామగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండలంలోని నసనకోట పంచాయితీ ముత్యాలంపల్లి గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పరామర్శిస్తూ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై వివరిస్తూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాన్నికి ఉన్న వ్యత్యాసం గురించి వివరిస్తూ ఇదేం ఖర్మరా మన గ్రామానికి మన పంచాయితీకి మన నియోజకవర్గానికి అనే నినాదంతో ప్రతి ఇంటింటా తిరిగి వివరిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శిమారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.పోతన్న, పంచాయితీ ఉపాధ్యక్షులు జేష్ట గంగాధర, మండల బిసి సెల్ కార్యదర్శి చంద్రనాయుడు, స్థానిక నాయకులు కాంతస్వామి, సురేష్, చెంగల రాయుడు, నాగరాజు, వేలూరి మురళీ, పోతన్న, సుదర్శన, డి.ముత్యాలు, బాలాజీ, భగవంతు, సూరి తదితరులు కలిసి నిర్వహించారు.

## సాయివిద్యానికేతన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు


జ్యోతి ప్రజ్వలన దృశ్యం

**అమరాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వక్కలిగ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి విద్యానికేతన్ 14వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. వక్కలిగ సేవా సమితి అధ్యక్షులు హేంజారప్ప,పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ హనుమంతరాయప్ప, నాగోనపల్లి మంజునాథ్, ఎన్‌వి. రమేష్ జెడ్పిటిసి నాగభూషణ,రాఘవేంద్ర, టైల్ ్స నాగభూషణం, రమేష్, వీరకేతప్ప, హెడ్‌మాస్టార్ అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ ఆటల పోటీల్లో గెలుపొందించిన విద్యార్థులు బహుతులు అందజేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఏంజారప్ప మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అదే విధంగా నాగోనపల్లి మంజునాథ్, ఎన్‌వి. రమేష్‌లు మాట్లాడుతూ వక్కలిగ సేవా సమితి పలు అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య, కంటి వైద్య శిబిరం, శ్మశాన వాటికి శుభ్ర పర్చడం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. కరస్పాండెంట్ సీహెచ్ హనుమంతరాయ మాట్లాడుతూ లీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌కెజి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ సేవా సమితి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాజ్య సభ సభ్యుడు డాక్టర్ వీరేంద్ర హెగ్డేకు శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**


రాజ్య సభ సభ్యుడు డాక్టర్ వీరేంద్రహెగ్డేను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రాజ్య సభ సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ వీరేంద్ర హెగ్డేను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులతో కర్ణాటక ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన ధర్మస్థలం శ్రీ మంజునాథ స్వామి ఆలయం చేరుకున్నారు. మంగళవారం ధర్మస్థంపుణ్యక్షేత్రంలో డాక్టర్‌వీరేంద్రహెగ్డేను తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వీరేంద్రహెగ్డే ధర్మస్థల మంజునాథస్వామి ట్రస్టు తరుపున కర్ణాటక రాష్ట్రంలో వెనుకబడిన పావగడ, మధుగిరి పలు ప్రాంతాల్లో ధర్మస్థల గ్రామ అభివృద్ధి సంఘం తరపున మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు కూడా మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా గ్రామాలలో తాగునీరు రోడ్డు పలుఅభివృద్ధికార్యక్రమాలు చేయడం జరిగింది. అదే విధంగా సత్యసాయి జిల్లాలో వెనుకబడిన మడకశిర నియోజకవర్గాన్ని ధర్మస్థల గ్రామ అభివృద్ది సంఘం తరుపున మహిళలకు, మడకశిర నియోజకవర్గాన్ని ధర్మస్థల గ్రామ అభివృద్ధి సంఘం తరుపున మహిళలకు, మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేయాలని రాజ్య సభ సభ్యుడు వీరేంద్ర హెగ్డే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలపడం జరిగిందన్నారు. అందుకు ధర్మస్థలం రాజ్య సభ సభ్యులు వీరేంద్ర హెగ్డే సానుకూలంగా స్పందించి మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కలిసి కట్టుగా పని చేద్దాం- తహశీల్దారు


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు జీలాని

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** బాల్య వివాహాల నిర్మూలనకు అంతా కలిసికట్టుగా పని చేయాలని తహశీలారు జీలాని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ఇరిగే పల్లి సచివాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాల్య వివాహాలు ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయని, వారిలో ఆలోచన శక్తి తక్కువగా ఉంటుందని ఆవేశం ఎక్కువగా ఉంటుందని వీటిని ఆలోచించకుండా చిన్న పిల్లలకే పెళ్లిళ్లు చేసి వారి జీవితాలతో ఆటలాడుతున్నారని అలాంటివి చేయకుండా బాల్య వివాహాల నిర్మూలనకు చట్టం ఉందని చట్టాన్ని గౌరవించి ప్రభుత్వం నిర్ణయించిన వయస్సు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై, బాల్య వివాహాలు చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా నిర్ణయాలు తీసుకుంటుందని జరిమానాతోపాటు జైలు శిక్ష ఉందని, బాల్య వివాహాలు జరిపించే వారి గురించి ఐసిడిఎస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంఇఓ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు అందించండి

**- ఇస్లాపురంలో తాగునీటికి కటకట**

**- సమస్య పరిష్కరించాలని ఏఈకి వినతి**


వినతిపత్రం అందిస్తున్న సిపిఎం తెలుగుదేశం నాయకులు

**పెనుకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని ఇస్లాపురంలో 15 రోజుల నుంచి తాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణము స్పందించి ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేస్తూ ఆ కౌన్సిలర్ గీతా హనుమంతు, సిపిఎం మండల కార్యదర్శి రమేష్‌లు బుధవారం నగర పంచాయితీ ఏఈ రాజేంద్రకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇస్లాంపురంలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. మహిళలు, ప్రజలు నీళ్ల కోసం పంట పొలాల్లో చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. తాగునీరు లేక ప్రజలు కటకటాలాడుతున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. నీటి సమస్యపరిష్కారం కాకపోతే మహిళలతో రోడ్డులో రాస్తారోకో నిర్వహిస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోమూడో వార్డు కౌన్సిలర్ గిరి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, టిడిపి నాయకులు హనుమంతు, సత్యం, పోతన్న, హనుమన్న, సురేష్, శ్రీరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హేమావతిలో పార్కింగ్, వారపు సంత వేలం పాట


వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హేమావతి నందు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి అధ్యక్షతన వేలంపాటను నిర్వహించగా ఇందులో ఈవోఆర్డీ సుధాకర్, గ్రామ కార్యదర్శి నరేష్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్కింగ్ సిద్దేశ్వర అనే వ్యక్తి పాట పాడి రూ. 83 వేలకు దక్కించుకున్నారు. వారపు సంతను రవి రూ. 45 వేలకు పాట పాడి దక్కించుకున్నట్లు ఈవోఆర్ సుధాకర్ తెలిపారు ఇందులో చింత ఫలసాయం వేలం పాట వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు ఆలయ కమిటి ఛైర్మన్ మంజునాథ్, సచివాలయ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు.

## బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న మంజుల వెంకటేష్

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థి రాఘవేంద్ర నగరూరును గెలిపించాలని బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల వెంకటేష్ కోరారు. బుధవారం అభ్యర్థి తరుపున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై రాఘవేంద్ర బలమైన వాణి వినిపిస్తారన్నారు. మోడి పాలనను దృష్టిలో వుంచుకుని బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు చక్రపాణి, లింగేశ్వర్, భాగ్యరాజ్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో రూ.13 లక్షల వ్యయంతో నూతన ముఖద్వారం

**-సొంత నిధులతో ఏర్పాటు చేయిస్తున్న నారపరెడ్డి, ఓబిరెడ్డి సోదరులు**

**-భూమిపూజచేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**


ఆర్చ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో ఉరవకొండ రోడ్డువైపున 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో గార్నదిన్నె మండలం ముకుందపురం గ్రామానికి చెందిన అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ నారపరెడ్డి, ఆయన సోదరుడు ఓబిరెడ్డి నూతన ముఖద్వారాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం క్షేత్రంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ముఖద్వారం నిర్మాణానికి అర్చకుల మం త్రోశ్చరణల మధ్య భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శ్రీవారి సేవలో తరించడం ఎంతో పుణ్యకార్యమని ముఖద్వారాన్ని నిర్మిస్తున్న వారిని అభినందించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీయంఎస్ మాజీ ఛైర్మెన్ సోమర జయచంద్రనాయుడు, ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, వైసీపీ నాయకులు కోనాపురం హనుమంతు, పెద్దముష్టూరు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బండి నారాయణప్ప భౌతికాయానికి నివాళులర్పిస్తున్న బి.కె


నివాళుర్పిస్తున్న బి.కె

**రొద్దం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రొద్దం మండలం మాజీఎంపిపి అంజినమ్మ తండ్రి మండల కన్వీనర్ నరహరి మామ దుద్దేబండ నారాయణప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి, పార్లమెంటు అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నాయకులు, కార్యకర్తలు వెళ్లి నారాయణప్ప మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బండి నారాయణస్వామి అనారోగ్యంతో మృతి

**- నివాళులర్పించి పరామర్శించిన టిడిపి సవితమ్మ**


మృతదేహానికి నివాళులర్పిస్తున్న సవితమ్మ

**రొద్దం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రొద్దం మండలం మాజీ ఎంపిపి అంజినమ్మ తండ్రి మండల కన్వీనర్ నరహరి మామ దుద్దేబండ నారాయణప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సినియర్ నాయకులు మాధవనాయుడు, రొద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, చాకర్లపల్లి శ్రీరాములు, శంకర్, రాము, కసప్ప, టిడిపి కార్యకర్తలు వెళ్లి బండి నారాయణప్ప భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శ్రీకాశీవిశ్వేశ్వరునికి వెండికవచం వితరణ


ఆభరణాలను ప్రదర్శనగా తెస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం పెద్దవడుగూరు శ్రీనివాసాచారి, అరుణ దంపతులు 3 కిలోల వెండి ఆభరణాలను దేవస్థానానికి అందచేశారు. స్వామికి మొక్కుకున్న కోర్కెలు తీరడంతో వారు నాగపడిగలు, శివలింగ కవచాన్ని తయారు చేయించి ప్రదర్శనగా తీసుకొచ్చి ఆలయంలో అందచేశారు. ఈ సందర్భంగా మాలదారణ భక్తులకు, హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పట్టించుకోని అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**


నాలుగురోడ్ల కూడలిలో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ దృశ్యం

మండల కేంద్రమైన కొత్తచెరువులోని నాలుగు రోడ్ల ప్రధాన కూడలి నందు పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించిన వైనం పలు విమర్శలకు తావిస్తోంది. వైకాపాకు చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఓట్లను అభ్యర్థిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని అలాగే ఉంచడంపై ఇతర పార్టీల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీకి అధికారులు ఎంత దాసోహామో అన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఏకపక్ష ధోరణిని వదలాలని ఆయా పార్టీల నాయకులు సూచిస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్టు సి.నాగన్న అనారోగ్యంతో మృతి


అనారోగ్యంతో మృతి చెందిన సి.నాగన్న (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామానికి చెందిన వజ్రకరూరు మండల సీనియర్ జర్నలిస్టు బోయ సి.నాగన్న (52) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధ పడుతున్న ఆయన మంగళవారం సాయంత్రం కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలి పారు. ఆయనకు భార్య నాగరత్నమ్మ, కొడుకు సాగర్, కుమార్తె మౌనిక ఉన్నారు. కుమార్తెకు వివాహం అయిందని కొడుకు చదువుకొంటున్నాడని సమాచారం. అభ్యుదయ భావాలు కల్గిన నాగన్న కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన సంఘాలతోపాటు పత్రికల్లోనూ పనిచేసి చివరిగా ఆంధ్రభూమి పత్రికలో రిపోర్టర్‌గా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఆయన మరణ వార్త తెలియగానే మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పెన్నహోబిళం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, గ్రామ సర ్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ ఈశ్వరరెడ్డి, వైసీపీ కార్యదర్శి రాజన్నగౌడ్, నారాయణ తదితరులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆర్‌టిసిలో కోల్పోయిన హక్కులు తిరిగి సాధించుకుందాం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్‌టిసి యూనియన్ నాయకులు

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఏపిఎస్ఆర్‌టిసిలో విలీనం పేరుతో కోల్పోయిన హక్కులను తిరిగి సాధించుకుందామని ఎస్‌డబ్ల్యూఎఫ్ (స్టాఫ్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్) కడపజోనల్ కార్యదర్శి బాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తిలోని ఆర్‌టిసి డిపోలో రాష్ట్ర కమిటీ ముద్రించిన ఆర్‌టిసి ఉద్యోగులు విలీనంతో కల్పోయిన హక్కులు అనే పుస్తకాన్ని భాస్కర్‌తో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.ఎస్.వెంకటేష్ ఉద్యోగ, కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2020 జనవరిలో ఆర్‌టిసి పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వ ప్రకటించిందన్నారు. ఇందుకు ప్రత్యేకంగా చట్టం కూడా చేసిందన్నారు. విలీనం అయితే తమ బ్రతుకులు బాగుపడతాయని, పనిగంటలు తగ్గుతాయన్నారు. పనిభారం తగ్గుతుందని, వేతనాలు పెరుగుతాయని, ఉద్యోగ భద్రత లభిస్తుందని, రిటైర్డ్ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పెన్షన్ వస్తుందని, ఆత్మగౌరవంతో బతకవచ్చని ఆశించామన్నారు. విలీనం తరువాత కార్మికులు, కార్మికుల బాధలు ఒక్కొక్కటి బయటపడతాయన్నారు. విలీనం తరువాత కార్మికుల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు ఉందన్నారు. మెరుగైన ఆర్థిక పరిస్థితులు కల్పించడానికి ఉద్యోగ, కార్మిక సంఘాలన్నీ ఏకమై కోల్పోయిన హక్కులు సాధించుకోవడానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు రియాజుల్లా, యాకూబ్ ఖాన్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఓపెన్ డే

**బుక్కపట్నంరూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య

మండలకేంద్రంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాల నందు ఓపెన్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డా.లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యుం, కొత్తచెరువు జూనియర్ కళాశాల అధ్యాపకులు దామోదర్, శ్రీబాలాజీ జూనియర్ కళాశాల అధ్యాపకు లు గోవిందరాజులు పాల్గొనగా, 60 మంది సీనియర్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు డిగ్రీ కళాశాలలో విద్యనైపుణ్యాలు చాలా బాగున్నాయని ప్రశంసించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య మాట్లాడుతూ, కళాశాలలో క్రమశిక్షణ, వసతులు, క్రీడా నైపుణ్యాలు, తరగతి గదులు, అధ్యాపకుల అనుభవము, కళాశాల చారిత్రక నేపథ్యాన్ని వారికి వివరించారు. దాపరికం లేకుండా కళాశాల పిపిటి ద్వారా అధ్యాపకులు చంద్రమోహన్ ప్రదర్శించి చూపించారు. అనంతరం నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యుం మాట్లాడుతూ, ఈ కళాశాలలో స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేశామని, విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యశిస్తే మంచి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రవికుమార్, గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, అధ్యాపకులు దస్తగిరి ఓబయ్య, డా.ఆదినారాయణ, వెంకట కృష్ణయ్య, ఆనంద్, నాగేంద్ర, రాజశేఖర్, వెంకటేశ్వర్ కుమార్, పిడి వినయ్, బోధనేతర సిబ్బంది రామాంజులు, రమేష్, ఉదయ్, శంకర, జూనియర్‌కళాశాల అధ్యాపకులు నారాయణస్వామి, మద్దిలేటి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


హాజరైన విద్యార్థులు

## మళ్లీ సీపీఐ పార్టీలో చేరిన క్రిష్ణ

**-కండువాకప్పి ఆహ్వానించిన నాయకులు**


పార్టీలోకి చేరిన క్రిష్ణను కండువాకప్పి ఆహ్వానిస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి తదితరులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త :** పట్టణానికి చెందిన బోయ క్రిష్ణ మళ్లీ సీపీఐ పార్టీలో చేరారు. బుధవారం స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ తాను ఇదివరకు పార్టీ, అనుబంధ సంఘాల్లో పనిచేసేవాడినని వ్యక్తిగత కారణాలతో పార్టీకు దూరం కావాల్సి వచ్చిందన్నారు. మళ్లీ పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని తాను నిబద్ధత కల్గిన కార్యకర్తగా పార్టీ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాసుల రామాంజినేయులు, ఏఐటీయుసీ తాలుకా కార్యదర్శి యం.బి.చెన్నరాయుడు, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల కార్యదర్శులు రమేష్, సుల్తాన్, రైతు సంఘం తాలుకా ఉపాధ్యక్షుడు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, గణప మల్లికార్జున, రామాంజినేయులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి నలుగురికి గాయాలు

**-క్షతగాత్రులు జిల్లా కేంద్రం తరలింపు**


బోల్తాపడిన ట్రాక్టర్ దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త :** మండల పరిధి లోని కౌకుంట్ల గ్రామ సమీపంలో బుధవారం ఉదయం రాళ్ల లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ ముందు టైర్ ఊడిపో యి బోల్తా పడటంతో జరిగిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే..మాల్యంకు చెందిన మద్రేగౌడ్ ట్రాక్టర్ కౌకుంట్ల సమీపంలోని కటువ నుండి రాళ్ల లోడ్ చేసుకొని తిరిగి గ్రామానికి వెళుతుండగా ట్రాక్టర్ ముందు చక్రం ఒకటి ఊడిపోవడంతో ఒక్కసారిగా బోల్తా పడినట్లు సమాచారం. దీంతో డ్రైవర్‌తోపాటు అందులోని ముగ్గురు కూలీలకు గాయాలుకాగా స్థానిక పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకై అక్కడి నుండి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. గాయపడినవారి పరిస్థితి నిలకడగానే ఉందని ఆందోళన చేందాల్సిన అవసరం లేదని స్థానికులు తెలిపారు.

07ATP15_07ATP15.qxd 15-02-2023 PM 10:15 Page 1



# గనులు భూగర్భశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన జె.సి



వినతిపత్రం అందచేస్తున్న జె.సి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గనులు మరియు భూగర్భశాఖ కార్యాలయంలోని ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంకు బుధవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇసుకరీచ్‌ల అనుమతి గురించి వాటి విధి విధానాల గురించి సంపూర్ణ సమాచారం ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని మభ్యపెట్టి కొందరు వ్యక్తులు ఇసుక మాఫియా చేస్తున్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పై వున్న ఒక మీటరులోతు వున్న ఇసుకకు మాత్రమే అనుమతిస్తే ఇక్కడ ఉన్న పెద్దపప్పూరు మండలంలోని కొందరు వ్యక్తులు జెసిబిలు పెట్టి ఇసుక తోడుకుంటున్నారని భవిష్యత్తులో ఇది అందరికి ప్రమాదమని 20 మంది కూలీలకు జీవనోపాధి కల్పించకపోగా వారి కడుపు కొడుతున్నారన్నారు. పెద్దపప్పూరు మండల ఇసుకరీచ్ అనుమతుల గురించి పలుమార్లు మీ దృష్టికి తీసుకువచ్చినా దానికి అనుమతి లేదు అన్న విషయాన్ని సూటిగా చెప్పకుండా పలు వివరణలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని దయచేసి మరొక్కమారు మేము మిమ్ములను అడుగుతున్నామని పెద్దపప్పూరు ఇసుక తవ్వకాలకు సంబంధించి అనుమతి వుందా లేదా అన్న విషయం స్పష్టం చేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి కోరారు.

# వివాహవేడుకులకు హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి



వధూవరులతో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంసిని చారిటబుల్ ట్రస్ట్‌కు జె.సి ఆర్థికసాయం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

హంసిని చారిటబుల్ ట్రస్ట్‌కు తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తన నివాసంలో బుధవారం 5 వేల రూపాయల సాయం అందచేశారు. పుట్లూరు మండలం ఎ.కొండాపురం గ్రామానికి చెందిన హంసిని చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన వారు జె.సిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జె.సి వారితో మాట్లాడుతూ ఈ సంస్థ ఎలా ఉపయోగపడుతుందని వారిని అడుగగా ఈ సంస్థ కళాకారులకు కళ పట్ల అవగాహన లేని అంధులకు చేతివృత్తి నేర్పించడంతో పాటు జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు, అంధులకు ఈ సంస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియచేశారు.

# పసికందు వైద్యానికి ఆర్థిక సాయం



గోవర్ధన్‌రాజు దంపతులు

**పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పుట్లూరు మండల టిడిపి నాయకులు గోవర్ధన్‌రాజు ఆయన సతీమణి రోజా దంపతులు ఓ చిన్నారి వైద్యం కోసం 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. వివరాలు ఇలా వున్నాయి. బుక్కరాయ సముద్రం మండలం జనచైతన్యనగర్‌కాలనీలో నివాసం వుంటున్న టిడిపి కార్యకర్త షేక్‌మహబూబ్‌బాష కుమారుని వైద్యం కోసం వారు ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పి.తూముచెర్ల బాబాఫకృద్ధిన్‌వలి మాట్లాడుతూ చిన్నారి వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న టిడిపి కార్యకర్త విషయం తెలుసుకుని స్పందించి ఆర్థిక సాయం చేసిన గోవర్ధన్‌రాజు దంపతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఎం పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ

**యాడికి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ లో బుధవారం ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి సిపిఎం పార్టీ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఐని శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.బషీర్‌అహ్మద్, కమిటీ మెంబర్లు మాయకుంట్ల మోహన్, కాశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**తలుపుల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**

మండలపరిదిలోని గుండువారిపల్లి గ్రామానికి చెందిన మోమన్‌కృష్ణ మొక్కజొన్న పంటను శాస్త్రవేత్తలు బ్రీడర్ శాస్త్రవేత్త వెంకటరమణ,శాస్త్రవేత్త శ్రీవేమన పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట ఎదుగుదల,నాణ్యనతను పరిశీలించి రైతుకు అభినందనలు తెలిపారు.మీరు పండించిన ఈ రకం ఖచ్చితంగా విత్తనానికి సరిపోయే విదంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎడిఎ సత్యనారాయణ, వ్యవసాయశాఖాదికారి షాదాబ్,వి,ఎ,ఎ,రైతులు పాల్గొన్నారు.

# శేషవాహనంపై ఊరేగిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



శేషవాహనంపై దర్శనమిస్తున్న శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో స్వామి వారికి, అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మ, శంకరయ్య శర్మ, గిరిశర్మలు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. శ్రీసీతా రాములు, నవగ్రహాలకు చంద్రశేఖర్ శర్మ, నందుస్వామిలు పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారు వాసుకీ వాహనంపై దర్శనమివ్వగా రాత్రి శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి శేషవాహనంపై పురవీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మోసగాడి నుండి కాపాడండి

-దాదాపు రూ.40 లక్షలకు పైగా ఎగవేతకు ఎత్తుగడలు

-లబోదిబోమంటున్న గొర్రెల కాపరులు



ఎస్ఐకి వినతిపత్రం అందచేస్తున్న గొర్రెల కాపరులు

**పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పగలనక, రేయనక, ఎండనక, వాననక కుటుంబాలకు దూరంగా వుంటూ గొర్రెలు మేపుకుంటూ ఏడాదిలో గొర్రెలకు పుట్టిన పొట్టేళ్లను అమ్ముకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, కానీ కొంత మంది వ్యాపారులు పొట్టేళ్లను కొనుగోలు చేసి డబ్బులు ఎగ్గొట్టాలన్న ఉద్దేశ్యంతో ఎత్తుగడలు వేసి మమ్ములను ఇబ్బందులు పెడుతున్నారని బాధితులు బుధవారం ఎస్ఐ వెంకటప్రసాద్ వద్ద మొరపెట్టుకున్నారు. వివరాలు ఇలా వున్నాయి. మడ్డిపల్లి గ్రామానికి చెందిన నారపరెడ్డి అనే వ్యక్తి పొట్టేళ్ల వ్యాపారం చేసే క్రమంలో మండలంలోని పలు గ్రామాల్లో పొట్టేళ్లను కొనుగోలు చేసి దాదాపు 40 లక్షల రూపాయలు ఎగ్గొట్టేందుకు సిద్ధమయ్యాడని బాధిలు లబోదిబోమంటున్నారు. మండలంలోని చింతకుంట, కందికాపుల, నారాయణపల్లి, తురకవానిపల్లి, గరుగుచింతలపల్లి గ్రామాలతో పాటు పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామానికి చెందిన గొర్రెల కాపరుల నుండి పొట్టేళ్లను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా వారికి కాలయాపన చేస్తూ బాధితులు డబ్బు ఇవ్వమని అడుగగా తన ఇంటికి తాళం వేసి, ఫోన్ స్విచ్చాఫ్ చేసి ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా మధ్యవర్తులు సర్దిచెప్పాలని చూడగా వారిపైనే కేసులు నమోదు చేయించడమే కాకుండా తాను ఆత్మహత్య చేసుకుంటానని భయపెడుతున్నాడని మాకు మోసం చేసి ఇలా బెదిరించడం ఏంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు ఎస్ఐని కోరారు.

# నాటుసారా స్వాధీనం

**యాడికి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న నాటుసారా చూపుతున్న ఎస్ఐ

మండలంలోని గుడిపాడు గ్రామ శివారులో బుధవారం గ్రామానికి చెందిన కంబగిరిరాముడును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. అవుకు మండలానికి చెందిన వ్యక్తి నుండి సారా కొనుగోలు చేసి గుడిపాడు గ్రామ శివారులో సారా విక్రయిస్తుండగా 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా అశోక్‌కుమార్‌రెడ్డి

**యల్లనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



అశోక్‌కుమార్‌రెడ్డి

మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన అశోక్‌కుమార్‌రెడ్డిని వైఎస్ఆర్ సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా నియమిస్తూ శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతితో పాటు రాష్ట్ర విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి



వధూవరులతో రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి రమేష్‌రెడ్డితో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు హాజరయ్యారు.

# నిధుల మళ్లింపుపై సర్పంచ్‌ల నిరసన

-పంచాయతీ రాజ్ మంత్రిపై సర్పంచ్‌ల ఆగ్రహం - సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలకు డిమాండ్

-మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వంపై మండిపడిన సర్పంచ్‌లు





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి జగన్‌మోహన్, సమావేశంలో నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు

**గాండ్లపెంట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల మళ్ళింపుపై మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌ల మరోసారి ప్రభుత్వంపై మండ్డిపడ్డారు. స్థానిక ఎంపిడిఓ కార్యాయలంలో బుధవారం ఎంపిపి తాతం జగన్‌మోహన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే మండలంలోని వైకాపాకు చెందిన కురుమామిడి గ్రామ సర్పంచ్ సుధాకర్ నల్ల బ్యాడ్జీ ధరించి ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు అందాల్సిన నిధులు అందకపోతే తాము గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు, పారిశుధ్యం చర్యలు ఎలా చేపట్టాలని ఆవేధన వ్యక్తం చేశారు. కనీసం విధ్యుత్ బకాయిలు కూడా కట్టలేని పరిస్థితుల్లో తాము ఉన్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ మంత్రి ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రభుత్వ తీరు పట్ల మండిపడ్డారు. వైకాపా సర్పంచ్‌తో పాటు మండలంలోని చామలగొంది, సోమయాజులపల్లి గ్రామాలకు చెందిన తేదేపా సర్పంచ్‌లు శివప్పనాయుడు, అనసూయమ్మలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో నిధులు లేక అభివృద్ధి కుంటుబడిందని, ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఏం సమాధానం చేప్పాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం శాఖల వారిగా అధికారులు తమ సందేశాలను సభ్యులకు తెలియజేశారు. సమావేశంలో వేపరాల ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం తాళ్ళకాల్వ గ్రామంలో విద్యుత్ ట్రాన్సఫార్మర్ కాలిపోతే ఇంతవరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. అలాగే తూపల్లి గ్రామంలో లైన్‌మెన్ లేకపోవడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ సర్పంచ్ సమావేశంలో తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చేపట్టిన బాలికల వసతి గృహాన్ని వినియోగం తీసుకోవాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశంలో తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు భూ పంపిణీ చేపడతామని తహసిల్దార్ తెలిపారు. అదేవిధంగా మూడు నెలలకు ఒక సారి జరిగే మండల సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు ఎంపిడిఓ అంజనప్పను డిమాండ్ చేశారు. సమావేశంలో పలు శాఖల అధికారులు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# గొప్ప పౌరాణిక నాటకం ప్రారంభోత్సవం



పౌరాణిక నాటకం ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ రెడ్డెప్ప

**తనకల్లు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని దేవళంతండా గ్రామంలో గొప్ప పౌరాణిక నాటకం అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కళాకారుడు యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె. రెడ్డెప్ప, ఆరుద్ర శ్రీనివాసులు వీరి ఆధ్వర్యంలో గురువారం నాటకం నేర్చుకోవడానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరాణిక నాటకాలు చాలా కనుమరుగు అయ్యాయి. అందువలన గ్రామ ప్రజలందరూ కలిసి బాలనాగమ్మ అనే పౌరాణిక నాటకం నేర్చుకొని మార్చి 30 శ్రీరామనవమి రోజు ఈ నాటకం అభయాంజనేయ స్వామి గుడి వద్ద నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో హార్మోనిస్టు కె. రెడ్డెప్ప, విజయ్‌కుమార్, వార్త భాస్కర్, రజితనాయక్, డ్రామా మేనేజర్, శ్రీరాములు, రెడ్డెప్పనాయక్, బిలే నాయక్, నాగేనాయక్, కోటపల్లి గ్రామ సర్పంచ్ మునేనాయక్, బి.కే. రవీంద్రనాయక్, లెక్చరర్ రాజశేఖర్, టీచర్ చంద్రశేఖర్, అమర్‌నాథ్, పోస్టల్‌డిపార్ట్‌మెంట్, గ్రామ పెద్దలు, కిమే నాయక్, తిరుపాల్‌నాయక్, దేవలంతండా శీనానాయక్,రాగి సెల్‌నాయక్, శంకర్‌నాయక్, బోండా కృష్ణానాయక్, చాపల వెంకటరమణ, లలితమ్మ, శంకరమ్మ, వెంకటరమణమ్మలు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలో 6లక్షల గృహాలు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

-జగనన్న ఇంటి స్థలాలను పరిశీలించిన ఏపిసిసి మీడియా చైర్మెన్

- వైకాపా పాలనపై తులసిరెడ్డి విమర్శ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

**గాండ్లపెంట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల గృహాలను పేదలకు కట్టించి ఇచ్చిన ఘనత ఒక్క కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుందని రాష్ట్ర ఏపిసిసి మీడియా చైర్మెన్ డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రానికి సమీపంలో నల్లగుట్ట వద్ద పేదలకు ప్రక్క గృహాలు నిర్మించి ఇచ్చేందుకు మంజూరు చేసిన ఇంటి స్థలాలను తులసిరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చి రెండేళ్ళయినా ఇంత వరకు రాష్ట్రంలో 20 వేల ఇల్లు కూడా పూర్తి చేయని దౌర్భాగ్యస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం ఇళ్ళ నిర్మాణాల యూనిట్ కాస్టును రూ. 3లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక్కో లబ్దిదారునికి మూడు సెంట్లు స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హంద్రినీవా నీటిని తీసుకొచ్చి కదిరి ప్రాంతంలోని అన్ని చెరువులకు నీటిని నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక స్టిక్కర్ ముఖ్యమంత్రిగా ఉండేలా చూస్తున్నాడని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

# వీధి కుక్కల సంరక్షణకు ముందుకొచ్చే సంస్థలకు సహకరించండి

- బళ్లారి మహానగరపాలికెకు హ్యూమన్ వరల్డ్ ఫార్ అనిమల్స్ సంస్థ అధ్యక్షురాలు నికితా అయ్యార్ విజ్ఞప్తి



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న హ్యూమన్ వరల్డ్ ఫార్ అనిమల్స్ సంస్థ అధ్యక్షురాలు నికితాఅయ్యార్

**బళ్లారి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త**

బళ్లారి నగరంలో ఇటీవల వీధి కుక్కల కాట్లతో విమ్స్‌లో చికిత్సకై చేరుతున్న రోగులకు చికిత్స కల్పిస్తున్నారని, అయితే వీధి కుక్కల సంరక్షణకు, కుటుంబ నియంత్రణకు ముందుకొచ్చే సంఘసంస్థలకు మహానగరపాలికె అన్నివిధాలా సహకారం అందించాలని హ్యూమన్ వరల్డ్ ఫార్ అనిమల్స్ సంస్థ అధ్యక్షురాలు నికితాఅయ్యార్ తెలిపారు. బళ్లారిలో మంగళవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆమె నగరంలో సుమారు 30 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నట్లు తమ సంస్థ జరిపిన సర్వే అంచనా ద్వారా గుర్తించినట్లు, వీటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సతో పాటు వాటి పాలన, పోషణకై ప్రజల్లో తగు జాగృతి కల్పించేందుకు ముందుకొచ్చే సంస్థలకు స్థానిక సంస్థలైన మున్సిపల్ కార్పొరేషన్, నగరసభ, పురసభ, గ్రామ పంచాయతీల్లాంటి స్థానిక సంస్థలు సహకారం అందించాలని పేర్కొన్నారు. తమ సంస్థ వీధికుక్కల రక్షణార్థం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపిన ఆమె, సార్వజనికుల విరాళంతో నగరంలోని 3 వేలకు పైగా వీధి కుక్కలకు వ్యాక్సిన్‌లు వేసినట్లు, 2015 నుంచే వీధి కుక్కల కుటుంబ నియంత్రణ, శస్త్ర చికిత్సలు, వ్యాధినిరోధక వ్యాక్సిన్‌లు వేయించాలని బళ్లారి నగరపాలికెకు విజ్ఞప్తి చేశామన్నారు. అయితే నగరపాలికె నుంచి టెండర్లు పిలిచినా బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా ఇప్పటివరకు ఏ సంస్థ ముందుకు రాలేదని తెలిపారు. తమ సంస్థ ఇప్పటికే 4,222 కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలకు పశు సంవర్ధకశాఖ వైద్యాధికారులకు సహకారం అందించామన్నారు. అయినా పాలకె నుంచి రావాల్సిన బకాయిలు ఇంకా తమకు అందలేదని, దీనివల్ల ఏ సంఘసంస్థలు వీధికుక్కల రక్షణకు వాటి నుంచి తలెత్తే సమస్యల నివారణకు ముందుకు రావడం లేదన్నారు. వీధి కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు తమ సంస్థ పంజాబ్‌కు చెందిన ఎన్‌జీవో సంస్థతో సమన్వయం చేసుకున్నట్లు, ఎవరైనా కుక్కలకు హింసకు గురిచేస్తే అటువంటి వారిపై కేసు నమోదుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మనుషుల మాదిరిగా జీవించే హక్కు కుక్కలకు ఉన్నదని, అయితే మహానగరపాలికె సార్వజనికుల నుంచి వాటికి ఆహారం అందజేస్తుండడాన్ని నిషేధిస్తూ మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల అనేక కుక్కలు ఆకలితో అలమటించి మనుషులపై దాడికి పాల్పడే అవకాశం లేకపోలేదన్నారు. వీధికుక్కల సంరక్షణకై తాము వివిధ స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి విద్యార్థులకు తగు జాగృతి శిబిరాలు నిర్వహిస్తామని, వీధికుక్కల పట్ల మానవీయతను కనబరచాలని తెలిపిన ఆమె, తమ సంస్థలో 10 మంది సిబ్బంది ఉన్నారని, మానవతా దృష్టితో ఈ కార్యం జరుగుతున్నదని, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు గురైన కుక్కలకు వీ ఆకారంలో చెవి కొనలను కత్తిరించడం జరుగుతుందని, నగరపాలికె యంత్రాంగం గత కొన్ని సంవత్సరాలుగా కుక్కల నియంత్రణకు సంబంధించి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరపకపోవడం వల్లే నగరంలో వీధి కుక్కల సంఖ్య పెరిగిపోయిందన్నారు. అదేవిధంగా 2018 నుంచి శస్త్ర చికిత్స కార్యాన్ని చేపట్టకపోవడం కూడా ఒక కారణమని తెలిపిన ఆమె, ఎన్‌జీవో సంస్థలకు ఎవరికైనా ఈ కార్యాన్ని అప్పగించి వీధికుక్కల సంఖ్యను తగ్గించవచ్చన్నారు. రేబీస్ కేసుల్లో దేశంలో యేటా 20 వేల మంది మృతి చెందుతున్నారని, 60 శాతం మరణాలు జరుగుతున్నాయని, 15 సంవత్సరాల్లోపు పిల్లలు ఈ రేబీస్ నుంచి మృతి చెందుతున్నారని, దీనిని నియంత్రించేందుకు అన్ని స్థానిక సంస్థల యంత్రాంగాలు కట్టుదిట్టమైన వైజ్ఞానిక చర్యలు తీసుకోవాలని, అవసరమైన టీకాలను వేయించే వ్యవస్థను చేయాలని చెప్పారు. ఈ సందర్భంలో సంస్థ స్వయం సేవకులు రవి, సింహా, మంజుల, పాండురంగ, పుష్ప, ఐశ్వర్య, రాజేశ్వరి, ఆకాష్‌కుమార్, శివరాజ్, వెంకటేష్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# కోడిగ్రుడ్లు సరఫరాలో తరచూ అవాంతరాలే...

**తనకల్లు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

విధ్యార్థులు మంచి పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు నిబంధనల మేరకు భోజనం పెట్టాలని జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. ఇందులో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతి రోజూ కోడిగ్రుడ్డు సోమ, బుధ, శుక్రవారాలలో భోజనంతో పాటు చిక్కీలు అందించాలని నిర్ధేశించి వాటిని సరఫరా చేసేందుకు టెండర్ల ద్వారా కాంట్రాక్టర్‌లకు అప్పగించారు.

అయితే కోడిగ్రుడ్లు సకాల ంలో కాం ట్రాక్టర్ సరఫరా చేయడం లేదు. కొన్ని పాఠశాలలకు వారం రోజులకు ఒక్కసారి అయినా కోడిగ్రుడుడ్లు సరఫరా చేయలేదు. కోడి గ్రుడ్లు లేకపోయానా సదరు పాఠశాల ఉపాధ్యాయులు ప్రక్కన అంగన్‌వాడీ సెంటర్లు బదులు తెప్పించుకొని అయినా వడ్డించి పెట్టుతున్నారు. ఇలా ఎన్ని రోజులు చేయాలో దిక్కుతోచని పరిస్థితిపై అధికారుల కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం లేదంటే ఆ కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త కాంట్రాక్టర్‌ను నియమిస్తే బాగుంటుందని అని పరువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు. గ్రామాలలో విధ్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద విధ్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని బాగా జరిపించారు. కొన్ని పాఠశాలలో పిల్లలకు భోజనం ఇంటి దగ్గర వండుకొని కొంచెం క్యారీలో వేసుకొని స్కూల్‌లకు తెచ్చి పిల్లలకు వడ్డిస్తూ పిల్లల కడుపుకొడుతున్నారు. మండల విధ్యాధికారి ఏ ఒక్క పాఠశాలకు వెళ్ళి తనిఖీ చేసిన ధాఖాలాలు లేవు. ఇప్పటికైన పిల్లలకు పౌష్టికాహారం అందించి న్యాయం చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరారు.

